రమదాన్ చివరి పది దినాలలోని బేసి రాత్రుల్లో లైలతుల్- ఖదర్ రాత్రిని అన్వేషించండి

ఉమ్ముల్ ముమినీన్ ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: రమదాన్ చివరి పది దినాలలోని బేసి రాత్రుల్లో లైలతుల్-ఖదర్ రాత్రిని అన్వేషించండి. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లైలతుల్ ఖదర్ ను అన్వేషించడంలో, మంచి పనులను అధికం చేయడంలో, పశ్చాత్తాప పడుతూ తౌబా చేయడంలో ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని ప్రోత్సహించారు. ఈ రాత్రి ప్రతి సంవత్సరం రమదాన్ చివరి పది రోజులలోని బేసి రాత్రుల్లో (21, 23, 25, 27, 29వ రాత్రులు) వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది.

http://sunnah.global/hadeeth/te/show/4540